# నూతన బూత్ కమిటీల ఏర్పాటు...

**-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి...**
**-భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ వి సుభాష్**



కోరుట్ల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం దూలూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ నూతన బూత్ కమిటీలను శనివారం ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ వి సుభాష్ విచ్చేసి మాట్లాడుతూ బూత్ కమిటీ ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు బండి సంజయ్ నేతృత్వంలో పార్టీని బలోపేతం చేసి రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల్లో గెలుపొందాలని కోరారు బూతు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గా ఎన్నికైన చందనగిరి రాజేష్ ఖ్యాతం జలంధర్ రెడ్డి వేములవాడ వెంకటేష్ పుంద్ర మీన్ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను సన్మానించారు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వేములవాడ నియోజకవర్గ నాయకులు కోడిపల్లి గోపాల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ లక్ష్మినర్సయ్య కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నరేంద్ర రవి భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల మారుతి రాజారెడ్డి జనార్దన్ రెడ్డి జగన్ గంగాధర్ బిజెపి వివిధ హోదా నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ ని కలిసిన జగిత్యాల టీఎన్జీవో కార్యవర్గం



కోరుట్ల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో టీఎన్జీవో నూతన కార్యవర్గం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డీఏలు మంజూరు పిఆర్సి అమలు సిపిఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయుట ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు వంటి ఉద్యోగుల ప్రయోజనాల గురించి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానన్నారు ఈకార్యక్రమంలో కోశాధికారి సాహెద్ బాబు సహాధ్యక్షులు మహమూద్ ఉపాధ్యక్షులు రవిందర్ సంయుక్త కార్యదర్శులు రాజేందర్ మమత సుగుణాకర్ మధుకర్ భువనేశ్వర్ హరిప్రసాద్ ఉద్యోగులు పాల్గొన్నారు

# సిసి రోడ్డు పనులకు భూమి పూజ...

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



కోరుట్ల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో 31వ వార్డులో 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో టుఫిక్ 5 కొట్లు బాకాయి నిదులు మంజూరు చేశామని 50 లక్షల మజిద్ బకాయి బిల్లులు మంజూరు చేశామని ప్రజల భాగస్వామ్యం తోనే పట్టణం అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలనీ 50 లక్షల పనులు చేయాల్సి ఉన్నాయన్నారు టెండర్ వేసి కాంట్రాక్టు చేయని కాంట్రాక్టర్ లకు నోటీస్ ఇవ్వాలని పనులు అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని కమిషనర్ కు సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కమిషనర్ చిరంజీవి స్థానిక కౌన్సిలర్ అజార్ ఏఈ శరన్ ముజీబ్ దుమాల రాజ్ కుమార్ అరిఫ్ అహమ్మద్ షకీర్ ఫిరోజ్ కుతుబ్ ఖలీం యసర్ సుభాన్ కౌన్సిలర్ లు రాము పిట్ట ధర్మరాజు కూతురు రాజేష్ నాయకులు డిష్ జగన్ కూతురు శేఖర్ కో ఆప్షన్ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హిందూ ధర్మ పరిరక్షణ మరియు విశ్వశాంతి కొరకై మహా పాదయాత్ర



సంగారెడ్డి జిల్లా, బీరంగూడా, వీరశైవ లింగాయత్ సమాజం బీరంగూడ వారి ఆధ్వర్యంలో హిందూ ధర్మ పరిరక్షణ మరియు విశ్వశాంతి కొరకై మహాత్మా బసవేశ్వర విగ్రహం బిరంగూడ నుండి సిద్ధి వినాయక దేవాలయం గణేష్ గడ్డ వరకు మహా పాదయాత్ర నిర్వహించటం జరుగుతున్నది. ఈ కార్యక్రమం హిందూ బంధువుల యొక్క చైతన్యం కోసం మరియు హిందువుల యొక్క అస్తిత్వం కోసం మరియు హిందువుల పైన జరుగుతున్న దాడులకు నిరసన, మహాత్మా బసవేశ్వర మార్గంలో నడవాలని తెలిపే విధంగా పాదయాత్ర ను వీరశైవ లింగాయత్ సమాజం బీరంగూడ అధ్యక్షులు ఉల్లిగడ్డ బస్వరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డిజిల్లా గౌరవ అధ్యక్షుడు సుల్లిగంటి సిద్దేశ్వర గారు, అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు గారు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్ గారు, పోలీస్ సంతోష్ కుమార్ గారు, గందిగే రాజు గారు,అనిమిషెట్టి జయప్రకాష్ గారు , శివరాజ్ పాటిల్ గారు,ఆకుల శంకరప్పా గారు, ఈశ్వరప్ప గారు, ఆవంచ సుధాకర్ గారూ, భిక్షపతి గారు ,సంతోష్ గారు,ఓంకార్ గారు,అభినయ్ గారు, నీలకంటప్ప గారు మరియు వీరాశైవ లింగయాత్ నాయకులు మరియు అధిక సంఖ్యలో హిందూ భక్తులు పాల్గొన్నారు

# మున్నూరు కాపు సంఘ భవనానికి నిధుల మంజూరు...

**-ప్రొసీడింగ్ పత్రం అందజేత...**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మేట్ పల్లి డిసెంబర్ 14 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ మున్నూరు కాపు సంఘ భవన అభివృద్ధి పనులకు ఎస్డిఎఫ్ నిధుల నుండి నిధులు మంజూరు చేయించి అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమిరెడ్డి విజయ్ అజాద్ అనంతరం మున్నూరు కాపు సంఘ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం లను శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ మీద హొదాల నాయకులు కార్యకర్తలు మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# శివాలయం సమీపంలో బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభం



వెల్దండ డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి)మండలం కేంద్రంలో అత్యంత పురాతన ప్రాచీనగల శివుని గుట్టపై వెలసిన శివాలయం సమీపంలో పునర్నిర్మాణ పనులలో భాగంగా శనివారం నూతనంగా బోర్ డ్రిల్లింగ్ పనులను స్వర్గీయ పాలాది వెంకట్ రాములు జ్ఞాపకార్థం తనయుడు పాలాది రంగనాథం అందజేసిన విరాళంతో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి ,సింగల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్ లు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు పుష్కలంగా నీరు రావడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు శివాలయానికి రంగనాయక ఆలయానికి పూర్వ వైభవం తెచ్చేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు.. కార్యక్రమంలో నాయకులు విజేందర్ రెడ్డి, రంగయ్య, శంకరయ్య, దర్గయ్య, పురుషోత్తం చారి,, రషీద్,, భయ మల్లయ్య , కి ష్టాలు , సంతోష్, దేవేందర్, , తిరుపతి రెడ్డి, గోసుల కొండలు , భరత్,, రమేష్, శేఖర్, పర్వతాలు, రామస్వామి తదితరున్నారు

# మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలి.

**-ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్.**



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14( వుదయం): జల్పల్లి ఫామ్ హౌస్ లో టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై జరిగిన దాడి ఘటనలో సినీనటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నోముల నరసింహారెడ్డి,చింతకింది లక్ష్మీపతి మాట్లాడుతూ సమాజంలో నాలుగో పిల్లర్ గా ఉన్న మీడియా జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. గత కొంతకాలంగా మంచు కుటుంబంలో జరుగుతున్న వివాదాలను పరిష్కరించుకోవాలి కానీ వార్త వెళ్లిన వారిపై దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించిన,దాడులకు పాల్పడిన వారి పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకువచ్చి అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్గం మహేశ్, నీలగిరి ప్రవీణ్ రావు,మామిడి ఆంజనేయులు,బక్కురి నరేశ్, వెల్మలపల్లి చిరంజీవి,కుందారపు ప్రభాకర్,ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర వ్యాప్తంగా నేడు అన్ని సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

**-అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
**-రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,**



కొత్తగూడ డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి ):రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో ఒకే విధమైన డైట్ ప్లాన్ ను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రారంభించారని, రాష్ట్రంలోగత పదేళ్లలో మొదటిసారిగా, సంక్షేమ హాస్టళ్ల చరిత్రలో మరెన్నడూ లేని విధంగాడైయిట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకొని అమలుపరుస్తున్నామని, పెంచిన డైట్ ఛార్జీలలో భాగంగా రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి. బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్లో అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను నేడు వ్యక్తిగతంగా సందర్శించి, అక్కడే విద్యార్థులతో కలసి భోజనం చేసి పరిస్థితులను స్వయంగా అంచనా వేయడం జరుగుతుందని,రాష్ట్రంలోని పాఠశాలలో 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది. హాస్టల్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ కూడా ఏర్పాటుతోపాటు, రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టిందని. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటి హాస్టల్లో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించే కార్యక్రమంతో పాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టల్లో ఈ పథకం అమలు చేస్తున్నారు, మరిపెడ తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కాలేజ్ లో కామన్ డైట్ మెనూ ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సరదాగా మాట్లాడుతూ అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తవుతున్న సందర్భంగా ఆరు గ్యారెంటీలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు,

జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు పడకల గదుల మంజూరు చేసి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ పేదవాడి సొంత ఇంటి కలని నెరవేర్చడం జరుగుతుందన్నారు,

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాను అభివృద్ధి చేస్తామని అన్నారు,

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ ఆవరణంలో దంతాలపల్లి, సీరోలు, నరసింహలపేట మండలాలకు (మూడు) 108 వాహనాలను ప్రారంభించారు,

టీజీ డబ్ల్యూ ఆర్ ఈఐఎస్ పాఠశాలను సందర్శించి పిల్లలతో ముచ్చటించారు అందుతున్న సేవలను వివరాలు అడిగి తెలుసుకున్నారు,

క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ఆరోగ్య తెలంగాణగా, విద్య తెలంగాణగా గా రూపొందించడం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు,విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత చదువులతో ముందుకు సాగాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మచారి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు.

విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై గోదామును తరలించవద్దు.

**-కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సివిల్ సప్లై డిఎంకు వినతి పత్రం.**



నర్సంపేట ఉదయం ప్రతినిధి డిసెంబర్ 14: నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో ఉన్న సివిల్ సప్లై గోదామును తరలించవద్దని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ లు సివిల్ సప్లై జిల్లా డిఎం సంధ్యారాణి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లై గోదాం పై మార్కెట్ యార్డులో హమాలి, చీపురు, కూలి లాంటి సుమారు 300 మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని అది లేకపోవడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తుందని అలాంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే కార్మికుల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్లాస్టిక్ సంచులను నిషేధించి 40 కేజీల గన్ని సంచులను సరఫరా చేయాలని రైస్ మిల్లులలో 60 కేజీల నుండి 80 కేజీల బరువు ప్లాస్టిక్ సంచుల్లో తీసుకొస్తున్నారని అవి మోయలేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేసి అలాంటి యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్, హమాలి ముఠా పెద్దమనుషులు గాండ్ల రాములు, ఎడ్ల నాగులు, యారా చంద్రమౌళి, రమేష్, ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన మెస్ చార్జీల మెనూ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



నకిరేకల్ డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి ): నల్లగొండ జిల్లా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా నకిరేకల్ లో ఉన్నటువంటి మైనారిటీ పాఠశాలలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పెంచిన మెస్ చార్జీల మెనూ నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆదేశాలు మేరకు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత-శ్రీనివాస్. ఈ సందర్భంగా మా ట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందించే బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకొని మంచిగా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యాసారపు లక్ష్మి-వెంకన్న, గాజుల సుకన్య , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి , లింగాల వెంకన్న , బ్రహ్మదేవర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి తీరు ఆభరణాల ఊరేగింపు..



నాగర్ కర్నూల్ డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయం మహా పడి పూజ ఈనెల 17 మంగళవారం నాడు ఉదయం 8 గంటల నుండి శ్రీ మదనాపురం గోపి కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ మహా పడి పూజ లో భాగంగా శనివారం నాడు స్వామి వారి యొక్క తిరు ఆభరణాలు కలశం స్వామివారి అభిషేక విగ్రహం ఊరేగింపు నిర్వహించడం జరిగింది.. పట్టణంలోని సీతారామ స్వామి దేవాలయంలో తిరు ఆభరణాలకు స్వామివారి అభిషేక విగ్రహానికి కలశానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేల తాళాలు మహిళల నృత్యాలతో మరియు అయ్యప్ప భక్తులు పేట తుళ్ళి ఆడుతూ పట్టణ పురవీధుల గుండా అయ్యప్ప స్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లడం జరిగింది.. మంగళవారం రోజు జరిగే మహా పడిపూజ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు పడిపూజ కార్యక్రమానికి హాజరై స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు తీసుకోవాల్సిందిగా దేవాలయ కమిటీ కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పసుపుల సుందర్ ప్రధాన కార్యదర్శి కానాపురం ప్రవీణ్ కోశాధికారి సురేష్, ఆలయ అర్చకులు విజయ్ శాస్త్రి లతోపాటు పట్టణ గురుస్వాములు జగన్మోహన్, తిరుపతయ్య, సుదర్శన్, శివ, లక్ష్మన్, అనిల్, పరమేశ్వర్, ఉప్పల శ్రీను, నరేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది..

# రాజీ మార్గం రాజ మార్గం



చెన్నూరు డిసెంబర్ 14వుదయం : చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ ఆదాలత్ కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నుశనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు కేసెస్ -45 రాజీపాడగా అమౌంట్ - 24,62,320/- సివిల్ కేసులు 03 - క్రిమినల్ కేసులు - 49 లలో ఇరు వర్గాల వారు రాజి పడడం జరిగింది. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు227 కాగా అమౌంట్ 4,54,000/ ం జరిమానా విధించడం జరిగింది. ఇతర కేసులతో కలిపి మొత్తం 470 కేసులు. పూర్తయినట్టు వారు చెప్పారు

# ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర మహాసభల పోస్టర్ రిలీజ్...




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 14,(వుదయం ప్రతినిధి ),అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో డిసెంబర్ 23 నుండి 25 వరకు సిద్దిపేట్ లో జరగబోయే రాష్ట్ర మహాసభల పోస్టర్ కొంపల్లి నగరంలో విడుదల చేసారు. ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ ఏబీవీపీ లో పెద్ద పండగ అని, ఈ మహాసభలో ప్రతి జిల్లాలోని విద్యారంగ సమస్యలను తెలుసుకొని తీర్మానాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని, ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి కార్యకర్తలు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి నగర కార్యదర్శి నాగేంద్ర, భాగ్యనగర్ కార్యవర్గ సభ్యుడు వివేక్, నగర సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్, శ్రేషాంత్, మనసా, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఎల్లపుడు కృషి చేస్తా...

: కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 14,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రాజీవ్ గృహకల్ప నివాసులు, ఇందిరమ్మ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. కాలనీలోని పలు సమస్యలను వివరించారు. దీనికి కె ఎస్ ఆర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ఎల్లపుడు కృషి చేస్తానని తెలిపారు. క్రీస్తు కృప ప్రార్థనా మందిరంలో జరగనున్న క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా రావాలని, ఇందిరమ్మ కాలనీలో క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా రావాలని వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, పాస్టర్ జాషువా, సురేష్, మహేష్, చందు, సంపత్, కోటేశ్వరి, కరుణ, నీలకంఠం, పద్మ, రాంబాబు, నరసింహ, పాస్టర్ యోహాన్, షారుణ్, రవి, శేఖర్, సిద్దయ్య, సైదులు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం



బెల్లంపల్లి, డిసెంబరు14 (వుదయం ప్రతినిధి)ఆరు గ్యారెంటిలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్ ఆరోపించారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలో ఆ పార్టి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ సంస్థాగత సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు..కాంగ్రెస్ సంవత్సర పాలన పై ప్రజల్లో అసంతృప్తితుందని ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మిన ప్రజలు పట్టం కడితే ప్రజల్ని నమ్మించి నట్టేట ముంచారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక రాజకీయ పార్టీ అయినా బిజెపి అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి బిజెపి పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని అన్నారు.బిజెపి సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని బూత్ కమిటీలు త్వరగతిన పూర్తి చేసి మండల కమిటీ ఎన్నికకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి బద్దం లింగారెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్ సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ ఎనగందుల కృష్ణమూర్తి,జిల్లా కో కన్వీనర్ చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పుల్గం తిరుపతి జిల్లా కార్యదర్శి గోవర్ధన్ మండలాల అధ్యక్షులు కళ్యాణి,భరత్ కుమార్,రామన్న యాదవ్,శైలేందర్ సింగ్ సీనియర్ నాయకులు కేశవరెడ్డి,శేషగిరి,మహీధర్ గౌడ్,మద్దెర్ల శ్రీనివాస్, గజెల్లి రాజ్ కుమార్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్,నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడకు స్విగ్గీ బోల్ట్ సేవల విస్తరణ

అహార ఉత్పత్తుల డెలివరీ వేదిక స్విగ్గీ తన 10 నిమిషాల్లో ఫుడ్ డెలివరీ సర్వీసు బోల్ట్‌ను కాకినాడకు విస్తరించినట్లు తెలిపింది. ఈ నగరంలోని ప్రముఖ రెస్టారెంట్‌లు క్యూఎస్ఆర్‌ల నుండి ఇకపై అత్యంత వేగంగా ఆహారాన్ని డెలివరీ చేయనున్నట్లు స్విగ్గీ ప్రాంతీయ ప్రతినిధి సిద్ధార్థ బాకో పేర్కొన్నారు. తమ సంస్థ దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 400 పైగా నగరాలు, పట్టణాలకు బోల్ట్ సేవలను విస్తరించిందన్నారు. 40,000 కంటే ఎక్కువ రెస్టారెంట్‌ల నుండి 10 లక్షల వస్తువులను డెలివరీ చేస్తోందన్నారు. కాకినాడలోని కస్టమర్లు నగరంలోని 106 రెస్టారెంట్లలోని మూడు వేల వంటకాలను ఎంచుకోవడానికి వీలుందన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన ప్రధాన న్యాయమూర్తి బి.వి నిర్మల గీతాంబ








సంగెం డిసెంబర్14(వుదయం ప్రతినిధి): జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ- వరంగల్ చైర్మన్స్ బి.వి.నిర్మలా గీతాంబ, బి.అపర్ణాదేవి శనివారం అ న్యాయ సేవా సదనము భవనములో జాతీయ లోక్ అదాలత్" ను ప్రారంభించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు జి.ప్రేమలత, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, డి.సి.పి.ఈస్ట్ జోన్ పి.రవీందర్ రావు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, వరంగల్ చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, హనుమకొండ జిల్లా ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీకాంత్, ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్దం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు హాజరయి కేసును పరిష్కరించుకోవాలని తెలియజేశారు. కోర్టు చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సుహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవి మాట్లాడుతూ "స్నేహపూరిత వాతావరణం లో ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొంది రాజీ పడాలని కక్షిదారులకు సూచించారు. అనంతరం వరంగల్ జిల్లా అదనపు జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవడం వల్ల కక్షిదారులకే శుభదాయకమని తెలిపారు. కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ రాజీ పడదగు కేసులలోని కక్షిదారులు కోర్టు చుట్టూ తిరగకుండా జాతీయ లోక్ అదాలత్ లో తమ కేసులను ఉపసంహరించుకోవాలని తెలిపారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ లో 2017 లో విడిపోయి, విడివిడిగా ఉంటున్న వైవాహిక జంటను వరంగల్ మీడియేషన్ సెంటర్ ద్వారా నాలుగు దఫాలుగా కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి, తిరిగి వారి వైవాహిక జీవితం కలిసి కొనసాగేలా నచ్చజెప్పి ఒక్కటిగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వధూవరులు సంతోషంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముందు దండలు మార్చుకొని స్వీట్లు తినిపించుకోవడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా 8 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 5164 పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు 5 యమ్.వి.ఓ.పి. కేసులు- 29, రూ.1,08,95,000 క్రిమినల్ కేసులు 5130, బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు 43 రూ.18,56,000 ఎలక్ట్రిసిటీ పి.ఎల్.సి. కేసులు 542, బి.యస్.యన్.యల్. కేసులు-10 పరిష్కరించడం జరిగింది. హన్మకొండ జిల్లా వ్యాప్తంగా 8 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 6303, పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు 9, యమ్.వి.ఓ.పి. కేసులు 41, రూ.2,65,40,000 క్రిమినల్ కేసులు 435, బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు 43, రూ.27,51,000 పరిష్కరించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసులను పరిష్కరించుటకు జిల్లా వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో 8, నర్సంపేట 1 బెంచీలను, హన్మకొండ జిల్లాలో 7 , పర్కాలలో 1 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో 8, హన్మకొండ జిల్లాలో 8 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏ.పి.జి.వి.బి. బ్యాంక్ ఆధ్వర్యంలో 700 మంది కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను అందించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్టి హాస్టల్ తనిఖీ

## విద్యార్థులతో కలిసి బోజనం చేసిన కుడా ఛైర్మన్










సంగెం డిసెంబర్14(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై తనిఖీలు చేసిన కూడా వరంగల్ చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి శనివారం గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు డైట్ అండ్ కాస్మోటిక్స్ పైన చార్జీలు పెంచిన సందర్భంగా సంగెం మండల కేంద్రంలోని గురుకుల ఎస్టీ బాయ్స్ హాస్టల్ లో పిల్లలు తల్లితండ్రుల సమావేశంలో పాల్గొన్న కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అనంతరం హాస్టల్ ఆవరణంలోని వంట గది, బాత్ రూములు, పిల్లల కోసం చేస్తున్న వంటలను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించనున్న అన్నం, కూరలను పరిశీలించి నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాల్లో నాణ్యత లోటు ఉంటే చర్యలు తప్పవన్నారు. పిల్లలు మరియు వారి తల్లి తండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ బోధన ఎలా ఉందని, ఎలాంటి ఆహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రిన్సిపాల్, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని, ప్రభుత్వం డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు, విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు ధైర్యం ఇచ్చి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో గ్రీన్ ఛానల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లిస్తామన్నారు. విద్యార్థులకు బట్టలు, పుస్తకాలు అన్ని రకమైన కిట్లు అందిస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,రానున్న పబ్లిక్ పరీక్షల్లో విధ్యార్థుల నుండి మంచి రిజల్ట్ సాధించేలా ప్లాన్ చేయాలని, పిల్లలకు మంచి ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ రాజకుమార్, వుమ్మిడి వరంగల్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ కిస్ట్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, పరకాల అధికారం ప్రతినిధి జనగం రమేష్,

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భాషిపాక సదయ్య, ఆగపాటి రాజు, మండల నాయకులు, కార్యకర్తలు, వార్డెన్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# స్టాండర్డ్ మెమో ఆవిష్కరణ చేసిన జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి





సంగెం డిసెంబర్14(వుదయం ప్రతినిధి): పర్వతగిరి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో స్టాండర్డ్ మెమో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు. పర్వతగిరి ఎమ్మార్వో వెంకటస్వామి రెవెన్యూ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ గురుకుల విద్యాలయాలు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు డైట్ అండ్ కాస్మోటిక్స్ పైన చార్జీలు పెంచిన సందర్భంగా పర్వతగిరి గురుకుల పాఠశాల కళాశాలలో పిల్లల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొనడం జరిగింది. హాస్టల్ కళాశాల నుండి ఏ సమస్యలు ఉన్న ఏ వసతులు కావాలన్నా మా దృష్టికి తీసుకురండి అన్నారు. అనంతరం హాస్టల్ లోని ఉన్న వంటగది బాత్రూంలో పిల్లల కోసం చేస్తున్న వంటలను పరిశీలించారు విద్యార్థులకు వండించనున్న అన్నం కూరలను పరిశీలించారు మరియు విద్యార్థులతో భోజనం చేయడం జరిగింది. ఎమ్మార్వో వెంకటస్వామి మాట్లాడుతూ హాస్టల్ కళాశాలకు కాంపౌండ్ వాల్ మంజూరు కావడం జరిగింది త్వరలోనే కాంపౌండ్ వాల్ వర్క్ నిర్మించడం జరుగుతుంది అన్నారు హాస్టల్లో ఏ సమస్యలు ఉన్న ఏమున్నా నా వంతు సహకారం చేస్తారని అన్నారు. విద్యార్థులకు హాస్టల్ వసతుల గురించి భోజనం గురించి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సైన్స్ ప్రోగ్రాం ఆటలు గేములు అన్ని రకాల గేమ్స్ లో ముందుండాలి అని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డి సి ఓ పి అపర్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి. వరంగల్ జిల్లా అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి పర్వతగిరి ఎమ్మార్వో వెంకటస్వామి విద్య కమిటీ పేరెంట్స్ విద్యార్థులు పాల్గొనడం చాలా సంతోషకరమని అన్నారు. హాస్టల్ కళాశాల కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణీ, వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల హాస్టళ్లకు పిల్లల సమస్యలు అర్థం చేసుకొని విద్యార్థులు ఎలా ఉంటే బాగుంటుంది వారి సమస్యలు ఎలా ఉన్నాయి అని తెలుసుకొని విద్యార్థులకు కావలసిన సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. హాస్టల్ కళాశాల కు కాంపౌండ్ వాళ్ళు సాంక్షన్ చేయించినందుకు జిల్లా రెవెన్యూ అధికారి కి విజయలక్ష్మి కి ఎమ్మార్వో వెంకటస్వామికి ప్రిన్సిపాల్ అపర్ణ కు పేరెంట్స్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు మంకాల యాదగిరి, సింగారపు గోపాల్, ఆరూరి అశోక్, మాదాసి కృష్ణ, మేకరి మల్లికార్జున్, సింత అశోక్, తనువుల శ్రీవిద్య, ఐలపాక స్వప్న, లావణ్య, ఉపేందర్, కుమార్, రాజు, పేరెంట్స్ కమిటీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్, డిసెంబర్14 (వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని పొమ్యానాయక్ తాండాకు చెందిన జ్యోతిబాయికి శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం లబ్ధిదారులకు అందించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి, శంకర్ రాథోడ్, శివాజీ, భక్ష నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### రాజా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వెంకటేష్ జన్మదినం

ఆందోల్,డిసెంబర్14 (వుదయం ప్రతినిధి): అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని దన్నారం గ్రామంలో విక్టరీ వెంకటేష్ ఫాన్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ కార్యవర్గ సభ్యుడు మరియు రాజా యూత్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఎల్లంపల్లి రాజు విక్టరీ వెంకటేష్ జన్మదినాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విక్టరీ వెంకటేష్ పుట్టినరోజున సుమారుగా 50 మంది నిరుపేదలకు గత 15 సంవత్సరాల నుండి దుప్పట్లు, స్వెటర్స్, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారని వారు అన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి

## చెక్కును అందించిన చంద్రశేఖర్ రెడ్డి

నంగారెడ్డి, డిసెంబర్14 (వుదయం ప్రతినిధి ):నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం బోర్గి గ్రామ పరిధిలోని సర్దార్ తాండకు చెందిన మాతురా భరత్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయిన చెక్కును శనివారం ఎమ్మెల్యే స్వగృహంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వరూప్ చంద్, తాండ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై బిజెపి దాడి

సిపిఎం ఎంపి ఆర్. సచ్చితానందం

న్యూఢిల్లీ: దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం రాజ్యాంగంపై దాడి జరుగుతోందని సిపిఎం ఎంపి ఆర్.సచ్చితానందం విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంలో భాగంగానే రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం లోక్‌సభలో జరిగిన 75 ఏళ్ల రాజ్యాంగంపై చర్చలో సిపిఎం తరపు సచ్చితానందం మాట్లాడారు. 75 ఏళ్ల రాజ్యాంగం వేడుకను పురస్కరించుకుని దేశ ప్రజలకు సిపిఎం అభినందనలు తెలుపుతోందని అన్నారు. రాజ్యాంగం దాడిని ఎదుర్కొంటుందని అన్నారు. దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య ఫరిడవిల్లడానికి ప్రధాన కారణమైన లౌకికవాదాన్ని, దేశ ప్రజలకు సమానత్వానికి దిక్సూచి అని అన్నారు. అయితే ప్రస్తుతం ఈ రెండింటిపైన తీవ్రమైన దాడికి అధికార పార్టీ పూనుకుంటుందని విమర్శించారు. దేశంలో కుల, మత, జాతి, లింగ వివక్షవ లేకుండా ప్రజలందరికీ రాజ్యాంగం సమాన హక్కులు ఇచ్చిందని గుర్తు చేశారు. మైనార్టీలకు, సామాజిక అణచివేతకు గురైన దళిత, ఆదివాసీలకు రాజ్యాంగం హక్కులు కల్పించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ హక్కులపై దాడి జరుగుతోందని పేర్కొన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందుత్వ సిద్ధాంతంతో రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు విరుద్ధంగా వ్యహరిస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ ఏనాడూ ఆమోదించలేదని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ సంఘ చాలక్ ఎంఎస్ గోల్వాల్కర్, మరో ఆర్ఎస్ఎస్ నేత, జనసంఘ అధ్యక్షుడు దీన్‌దయాల్ ఉపాధ్యాయ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రసంగాలు చేశారని, ఆర్టికల్స్ రాశారని గుర్తు చేశారు. ఆ సిద్ధాంతంతోనే ప్రస్తుతం దేశంలోని మంత్రులు, కీలక పదవుల్లో ఉన్న వారు రాజ్యాంగాన్ని మార్చాలని ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు.

# విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న





యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో శనివారం జరిగినటువంటి నూతన మెనూ ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 40% మెస్ చార్జీలు పెంచి విద్యార్థులకు పోషక ఆహారం అందించాలని ఉద్దేశంతో కొత్త మెనును రూపొందించారు. దానిలో భాగంగానే మల్లన్న ముఖ్యఅతిథిగా విచ్చేసి మెనూ ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ మల్లన్న మాట్లాడుతూ.... మరిన్ని వనరులు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. తరగతి గదులను, వసతి గృహం, డైనింగ్ హాల్ మరియు నిత్యవసర వస్తువులను స్వయంగా పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. తరువాత వారు పిల్లలతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి విద్యార్థుల తల్లిదండ్రులతో మరియు విద్యార్థులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాజపేట గురుకుల పాఠశాలకి 1500 లీటర్ల కెపాసిటీ గల ఒక వాటర్ ప్లాంట్ ను క్షణమే మంజూరు చేశారు. ఎమ్మెల్సీ మల్లన్న నూతన మెనును పరిశీలించి దానిని తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. ఇక్కడి వనరులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని దానికి ప్రభుత్వం మీకు ఎల్లవేళలా మీ వెంట ఉంటుందని చెప్పారు. కబడ్డీ క్రీడాకారులతో కూడా ముచ్చటించారు. వారికి కూడా మరిన్ని వసతులు కల్పించడానికి ప్రయత్నిస్తాను హామీ ఇచ్చారు. వారితో పాటు మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్, ఎమ్మార్వో దామోదర్, ఎంపీడీవో నాగవేణి, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మచ్చ రమేష్, వైస్ చైర్మన్ హేమలత, ఏ.ఎస్.ఐ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం

– విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్





యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ప్రజా ప్రభుత్వంలో డైట్ చార్జీలు పెంచడం అభినందనీయమని బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. శనివారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని పోస్ట్ మెట్రిక్ బాలుర ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ హుస్సేనబాద్ లో జరిగిన డైట్ మెనూ షీట్ ప్రారంభోత్సవంలో వారు పాల్గొని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అన్ని రకాల సంక్షేమ వసతి గృహాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ మెనూ షీట్ ను 40 శాతం చార్జీలు పెంచి నిరుపేద విద్యార్థులకు నేడు పెద్దన్నగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదిగారని, ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. 2017 నుంచి ఇప్పటివరకు విద్యార్థుల కాస్మెటిక్, డైట్ చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని, విద్యార్థులకు కాస్మెటిక్, మెస్ ఛార్జీలు పెంచడంతో ఎస్సీ సంఘం నుండి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాలు, తెలంగాణ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని వసతిగృహాలు, అన్ని వసతి గృహాలకు డైట్, కాస్మొటిక్ ఛార్జీల పెంపుతో పాటు వెంటనే మెనూ అమలు అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించే విధంగా అన్ని వసతి గృహాల్లో సక్రమంగా అమలు అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో విద్యార్థులకు మంచి ఆహారం అందించడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కు స్పెషల్ ఆఫీసర్ డి ఎం హెచ్ ఓ మనోహర్, హెచ్ డబ్ల్యు ఓ ఆనంద్, మెడికల్ ఆఫీసర్ నిరోషా, పిట్టల బాలరాజ్, సిరుపంగ శివలింగం, గ్యాస్ చిన్న, డాకూరి ప్రకాష్, శిరీష, ధనలక్ష్మి ఏఎన్ఎం, హాస్టల్ సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తమ ప్రభుత్వం విద్యార్థులకు 40% డైట్ చార్జీలను పెంపు

దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్





నల్లగొండ డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి): గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తమ ప్రభుత్వం విద్యార్థులకు 40% డైట్ చార్జీలను పెంచిందని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. శనివారం అయన దేవరకొండ నియోజకవర్గం లోని పలు పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన 40 శాతం డైట్ చార్జీలు, కామన్ మెనూ కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా ఆయన మల్లేపల్లిలోని షెడ్యూల్ తెగల బాలుర పాఠశాలలో డైట్ చార్జీల పెంపు, కామన్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేవరకొండలోని బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో,ఆ తర్వాత దేవరకొండ మండలం పెంచికలపాడు లోని గిరిజన బాలికల పాఠశాలలో డైట్ చార్జీల పెంపు, కామన్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా పాఠశాలల్లో శాసన సభ్యులు విద్యార్థులతో మాట్లాడుతూ గతంలో కంటే భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 40 శాతం డైట్ చార్జీలను పెంచిందని అన్నారు. సరైన డైట్ చార్జీలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు పెంచిన డైట్ చార్జీలతో విద్యార్థులకు సరైన భోజన సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల యాజమాన్యాన్ని, వంటవారినిఆయన ఆదేశించారు. విద్య కోసం నియోజకవర్గంలో తన హయాంలోనే ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలను,ఇతర పాఠశాలలను నిర్మించడం జరిగిందని తెలిపారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈరోజు లాగే ఎప్పుడూ హాస్టల్ నిర్వహణ ఉండాలి

పేద విద్యార్థుల లక్ష్యసాధన కోసమే మెస్ చార్జీల పెంపు.....

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాజపేట గురుకులంలో మెస్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించి పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.







యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 14 వుదయం ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, పేద విద్యార్థులు లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, నిత్యం ఇలాగే హాస్టల్ నిర్వహణ, మెనూ అమలు చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఎలియాస్ చింతపండు నవీన్ కుమార్ తెలిపారు. శనివారం రాజపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల కళాశాలలో మెస్ చార్జీల 40% పెంపు కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఒకరోజు ఆయన గడిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకులు చేపట్టని విప్లవాత్మక కార్యక్రమాలను హాస్టల్లో అమలు చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేశారన్నారు. మెస్ చార్జీల 40% పెంపు చారిత్రాత్మక మన్నారు. గత పాలకుల హాస్టల్లో పరిస్థితి ప్రస్తుత పరిస్థితిని విద్యార్థులు తల్లిదండ్రుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం హాస్టల్ లో నిర్వహణ భోజనాలు బాగున్నాయని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనాలు ఉండాలని పరిశుభ్రత పాటించాలని ఆయన తెలిపారు. గురుకులాల నిర్వహణ పట్ల అశ్రద్ధ వహించకూడదని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు హాస్టళ్లకు గురుకులాలకు అందిస్తున్న సదుపాయాలను ఆయన వివరించి విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ఇంతకుముందు విద్యార్థులు తీన్మార్ మల్లన్నకు గౌరవ వందనం పలుకుతూ స్వాగతం చెప్పారు. వంటగదిని, డైనింగ్ హాల్ ను ఇతర ప్రదేశాలను పరిశీలించిన ఆయన మెనూ ఆవిష్కరించారు. విద్యార్థులతో తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది, ప్రత్యేక అధికారి జునుగల శ్యాంసుందర్, తహసిల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేణి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మలోత్ విఠల్ నాయక్, ఇంజ నరేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, శ్రవణ్ ఇంజ చింటూ తదితరులున్నారు.

## అత్యుత్తమ విద్య, పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

**మహాత్మ జ్యోతి బాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిన - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి ఎస్ ఎన్.వి ప్రసాద్**





యాదాద్రి భువనగిరి / డిసెంబర్14(వుదయం ప్రతినిధి): జిల్లా లోని అనంతారం లోని మహాత్మ జ్యోతి బాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి ఎస్ ఎన్.వి ప్రసాద్ ఐ ఎఫ్ ఎస్ హాజరై ప్రారంభించారు. వారితో పాటు ఎస్ ఓ ఈ కన్వీనర్ ప్రిన్సిపల్ వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, మరియు జిల్లా డి ఆర్ డి ఓ సర్ఫ్ జిల్లాఅధికారి శ్రీనివాస్ మరియు జిల్లా పౌరసరఫరా శాఖ అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో 17 సంవత్సరాల తర్వాత పెంచింది కాస్మోటిక్ చార్జీల కొత్త డైట్ మెనూ ఆవిష్కరించారు. అలాగే విద్యార్థులతో విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి భోజనం చేసి, వంటశాల, బియ్యం, ప్రొవిజన్స్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సత్కరించిన ఉద్యమ కారుడు సిద్దయ్య.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, డిసెంబర్ 14 వుదయం ప్రతినిధి : రాజపేట మండల కేంద్రానికి శనివారం వచ్చిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తొలి మలి విడత తెలంగాణ ఉద్యమకారుడు పుల్లంగారి సిద్దయ్య శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న కృతజ్ఞతలు తెలిపారు.

## సిరిసిల్ల మినీ ట్యాంక్ బండ్ చెరువు అభివృద్ధి పనులు జరిగేనా

సిరిసిల్ల, డిసెంబర్ 14(ఏ.ఎం.ఎస్): సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్తచెరువు మినీ ట్యాంక్ బండ్ చెరువు కట్ట ప్రక్కన ఒక అడవి లాగా మారింది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వలన పందులు, పాములకు నిలయంగా మారింది. దళితుల కాలనీ ఆనుకొని ఉన్నందున అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మున్సిపల్ కమిషనర్ స్పందించి కొత్త చెరువు కట్ట ప్రక్కన పిచ్చి మొక్కలు, ముళ్ళ చెట్లు తొలగించి మినీ ట్యాంక్ బండ్ ను అందంగా తీర్చిదిద్దాలని శనివారం పర్యటకులు కోరారు.

## గిరిజన నిరుద్యోగులు చేతి వృత్తి శిక్షణ తీసుకోవాలి

భద్రాచలం, డిసెంబర్ 14(ఏ.ఎం.ఎస్): నిరుద్యోగ గిరిజన మహిళలు సమయాన్ని వృధా చేయకుండా తమకు ఇష్టమైన చేతివృత్తుల శిక్షణ తీసుకొవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ అన్నారు. పాల్వంచలోని నవభారత్ లోని నవ మహిళ సాధికారక కేంద్రమును సందర్శించి మహిళలకు ఇస్తున్న శిక్షణల గురించి చీప్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. వస్తువుల తయారీ శిక్షణ మహిళలతో ఇక్కడ నేర్చుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని పదిమందికి ఉపాధి కల్పించేలా చూడాలని అన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో వేడుకలు

పటాన్‌చెరు, డిసెంబర్ 14(ఏ.ఎం.ఎస్): మండల కేంద్రమైన కందిలోని మైనార్టీ పాఠశాలలో డైట్ పండగ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గురుకుల పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి విద్యార్థులు పాటల రూపంలో వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి విద్యార్థులకు బోధిస్తున్న సౌకర్యాలు గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.

# గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ కొరకు సర్వం సిద్ధం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

కాగజ్ నగర్ ,డిసెంబర్14,(వుదయం ప్రతినిధి):జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సెయింట్ క్లారెట్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

పరీక్ష కేంద్రం ప్రాంగణం, ముఖ్య పర్యవేక్షకులు గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షించాలని, అవసరమైన ఫర్నిచర్, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 15, 16 తేదీలలో ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం 2 పేపర్లు ఉంటాయని, పరీక్ష కేంద్రంలో అనుమతిలేని సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూలు గేటు బయట తీసుకొని పరీక్షా సమయం పూర్తయ్యే వరకు భద్రపరచాలని, అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఉదయం పరీక్షకు 9:30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు గేట్లు మూసి వేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించవద్దని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని తెలిపారు. అనంతరం కాగజ్ నగర్ పట్టణంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేసే సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ లోని 5వ వార్డులో నీటి సమస్య పరిశీలన

హుజూర్‌నగర్, డిసెంబర్ 14(ఏ.ఎం.ఎస్): హుజూర్ నగర్ లో గత రెండు నెలల నుండి బోరింగ్ కరాబ్ అయి 5 వ వార్డ్ సుందరయ్య నగర్ లో ఎవరు పట్టించుకోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బీ ఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు ములకలపల్లి రాంబాబు స్పందించి, వెంటనే అధికారులకు ఫోన్ చేసి బాగు చేపించడం జరిగింది. సుందరయ్య నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేసి, రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గామాల్లో మారు మ్రోగుతున్న అయ్యప్ప శరణులు

ఎల్లారెడ్డి, డిసెంబర్ 14(ఏ.ఎం.ఎస్): కామారెడ్డి జిల్లాలోని గ్రామాల్లో మారు అయ్యప్ప శరణులు మారుమ్రోగుతున్నాయి. వృద్ధులు, యువకులు, చిన్నారులు అయ్యప్ప మాలలు వేస్తూ, గ్రామాల్లో అయ్యప్ప పడిపూజలు చేస్తున్నారు. జిల్లాలోని సరిహద్దు చివరి గ్రామం వెంకపల్లిలో శనివారం మాల వేసిన హరికిరణ్ రెడ్డి నివాస గృహంలో అయ్యప్ప పడిపూజ నిర్వహించారు.

జిల్లాలోని అనేక మండలాల నుండి అయ్యప్ప మాల వేసిన స్వాములు పడిపూజకు హాజరయ్యారు. స్వాములకి భిక్ష ఏర్పాటు చేశారు.

# డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం

**-రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి): డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపుతో రాష్ట్రంలో గురుకులాలతో పాటుగా బీసీ, ఎస్టీ, ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్ ను కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మేకల రమ్య, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినిలు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 16 ఏళ్ల తర్వాత డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచారని అన్నారు. రేపటి భావి భారత పౌరులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతోనే విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు 500 కోట్లు నిధులు కేటాయించి పెంచామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, బీసీ, ఎస్టీ, ఎస్సీ మైనార్టీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచి పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదవాలని కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం ద్వారా కుటుంబాల్లో మార్పు తీసుకురాగలుగుతామని, కుటుంబంలో కష్టపడి చదివి ఉద్యోగం సాధిస్తే ఆ కుటుంబ తలరాతే మారుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు దీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు ఉండాలనేదే తన కోరిక అని, లక్షల రూపాయలు వెచ్చించి చదువుకునే వారి కంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండాలని విద్యార్థులను కోరారు. అనంతరం గురుకుల పాఠశాలలోని స్టోర్ రూమ్లను, వంటశాలలను క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. ఏటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది

**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ**



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి): ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ తెలిపారు. శనివారం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దిద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి అసంక్రమిత వ్యాధుల కేంద్రం, ఈసీజీ కేంద్రం, 13 కోట్లతో నిర్మించనున్న నాలుగు అంతస్థుల భవన నిర్మాణ భవనానికి శంకుస్థాపన, అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించమని హెచ్చరించారు. ఈ ప్రాంతం పరిశ్రమల ప్రాంతమని అంతేకాకుండా మంథని, పెద్దపల్లితో పాటు సమీప రాష్ట్రాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వైద్య సేవలకు వస్తుంటారని మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. మారుమూల ప్రాంతాలున్న ఈ జిల్లాలో వైద్య సేవల్లో ఏదేని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్య సిబ్బంది అన్ని వేళల్లో అందుబాటులో అప్రమత్తంగా ఉంటూ నిరంతర వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లాకు 2 ప్రాథమిక, 2 కమ్యూనిటి ఆసుపత్రులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం చెప్పింది చేస్తుందని కట్టుకథలు చెప్పే పరిస్థితి లేదని అని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు ఉన్న ఏరియా అని ఈ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక వైద్య, ఆయుష్ కానీ ఎలాంటి ఇబ్బంది రాకుండా వైద్య సేవలు అందించాలని తెలిపారు. అసంక్రామిత వ్యాధుల సేవలపై క్రమం తప్పక రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లా, మండల కేంద్రంలో ఎన్సీపీ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 400 వందల సబ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 130 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెరుగైన సేవలు అందించేందుకు 8 వేల మంది వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేశామని, ఇటీవల 441 సర్జన్లను, ఫుడ్ ఇన్స్పెక్టర్. పోస్టు లు భర్తీ చేసినట్లు స్పష్టం చేశారు. లోపాలు సరిచేసుకుని ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రులకు సౌకర్యాలు, డ్రగ్స్ ఎక్విప్మెంట్ కొరత రాకుండా ఇస్తామని తెలిపారు. ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని తెలిపారు. స్టోర్ ఎల్లపుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ అందుబాటులో లేవన్న అంశం రావొద్దని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వైద్య సేవలపై ఫిర్యాదులు ఉన్నాయని సరిచేసుకోవాల్సిన బాధ్యత మీ పై ఉందని మంత్రి పేర్కొన్నారు. సేవలకు వచ్చే వారు పేషెంట్స్ కాదని మన కస్టమర్స్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 22 సెంట్రల్ మెడికల్ స్టోర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎమ్మారై సేవలు అందుబాటులో తేవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సింగరేణి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని డెడికేటెడ్ గా ఫ్యాషన్ గా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎలాంటి అవసరం ఉన్న ప్రభుత్వం తీరుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ శాసన సభ్యులు కోరిన విధంగా ప్రాథమిక, కమ్యూనిటి కేంద్రాలు, అంబులెన్స్ సేవలను మంజూరు చేస్తామని తెలిపారు. చిట్యాల ఆస్పత్రిలో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రి పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ బి సి గురుకులంలో మెస్ చార్జీల మెనూ ప్రారంభించిన ఎమ్మెల్యే



నకిరేకల్ డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డైట్ చార్జీలు 40% కాస్మొటిక్ చార్జీలు 200% పెంచిన నేపథ్యంలో నకిరేకల్ పట్టణంలోని ఎస్ ఎల్ బి సి గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి డైట్ మరియు కాస్మొటిక్ మెనూ ను ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ఈరోజు రాష్ట్రంలోని 119 నియెజకవర్గాల్లో ఉన్న గురుకుల పాఠశాలల సందర్శన కార్యక్రమం రాష్ట్రంలో జరుగుతుంది అని తెలిపారు. నేటి పిల్లలను రేపటి భావి భారత పౌరులుగా తీర్చి దిద్దటమే మా ప్రభుత్వ లక్ష్యం అని, అదేవిధంగా గత ప్రభుత్వంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేశారు కానీ వసతులు కల్పియ్యలేదు అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు గతంలో పెంచలేదు, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 30 ఎకరల లో 250 కోట్ల వరకు ఖర్చు చేసి అన్ని గురుకులాలు ఒకే చోట నిర్మాణం చేపట్టబోతున్నాం అని తెలిపారు. విద్యార్థులు కూడా కష్టపడి గొప్పగా ఎదగాలి ఇష్టం తో చదివితే గొప్పగా అవుతారు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగయ్య,పాఠశాల ప్రిన్సిపల్, పుర చైర్మన్ చెవుగోని ని రజిత శ్రీనివాస్, బ్యాక్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి

**-నల్ల భారతి అంగన్వాడీ టీచర్.**



నర్సంపేట వుదయం ప్రతినిధి డిసెంబర్ 14: నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రతి గర్భిణీ బాలింత స్త్రీలు పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవాలని, శరీరానికి కావలసినంత అయోడిన్ ఉప్పును వాడాలని తెలియజేశారు. మన పెరటి తోటలో సీజనల్ గా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా తినాలని తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి స్థానిక అంగన్వాడీ టీచర్ నల్లభారతి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీ బాలింత స్త్రీలకు ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు ఒక పూట భోజనం, 200 గ్రాముల పాలు, ఒక గుడ్డు అందజేస్తున్నామని, ప్రతిరోజు గర్భిణీ బాలింత స్త్రీలు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయాలి అని తెలిపారు. ఇంటికి భోజనం తీసుకు వెళ్లడం ద్వారా గర్భిణీ బాలింతలు పూర్తిస్థాయిలో తినలేరని దానివల్ల అంగన్వాడి లక్ష్యం నెరవేరదని, గర్భిణీ స్త్రీ ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని తెలిపారు. ప్రతి తల్లి తను ఆరోగ్యంగా ఉంటూ కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలని కోరారు. బాలింత స్త్రీలు తీసుకునే ఆహారం పైనే బిడ్డకు ఇచ్చే పాలు ఆధారపడి ఉంటాయి కాబట్టి గర్భిణీ గా నమోదైనప్పటినుండి ఆరు నెలల బాలింత వరకు ఇచ్చే ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశం లో స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి, గ్లోబల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, సభ్యురాలు ఉష, అడ్డగట్ల భాగ్య, చార్ల మౌనిక, ఆశ కార్యకర్త రమ,అంగన్వాడీ ఆయా పైండ్ల సునీత, స్వర్ణలత,స్వాతి, నూర్ బీ, మౌనిక, శిరీష, శ్వేత, సాయిప్రియ, పూజిత,మంజుల,నాగజ్యోతి, లావణ్య,గర్భిణీ, బాలింత స్త్రీలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం అందించిన ముస్లిం సోదరులు



యాదాద్రి భువనగిరి /డిసెంబర్ 14 వుదయం పతినిధి :- మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన మహ్మద్ అలీ, జానీ సోదరులు శనివారం అయ్యప్ప సాముల అందరికీ మహ్మద్ అలీ, జానీ అన్న ప్రసాదాన్ని అందజేశారు. మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ ఆంజనేయ స్వామి దేవాలయం లో అన్న ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,గురుస్వామి ఏ. రామలింగం, నాయకులు కారుపోతుల శ్రీనివాస్, లెంకల వేణు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ ఎదగబోయే యువకుడు మృతి



చెన్నరావుపేట డిసెంబర్. 14. (వుదయం న్యూస్ ప్రతినిధి): జల్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి ఈరోజు ఏడు గంటలకు ఒక పేద ఇంట్లో కరెంటు షార్ట్ సర్క్యూట్ తో ఒక ప్రాణము బలి కొనడం జరిగింది సంపంగి రమేష్ పెద్ద కుమారుడైన రాకేష్ అనే వ్యక్తి 16 సంవత్సరాలు ఉదయము సెల్ చార్జింగ్ పెడుతున్నటువంటి క్రమంలో సెల్ చార్జ్ పిన్నుకు కరెంటు వచ్చి ప్రమాదవశాత్తు కిందపడి అతను చనిపోవడం జరిగింది ఈ నిర్లక్ష్యానికి కారణము ఒక ట్రాన్స్ఫారం నుండి ఎన్ని సంవత్సరాలు చేపిన కూడా దాన్ని మార్చకపోవడం కరెంటు వాళ్ళది నిర్లక్ష్యంగా భావించి ఈ నిర్లక్ష్యానికి కరెంటు వాళ్ళు బాధ్యులుగా భావించి ఆ పేద కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఒక 20 లక్షలు ఆర్థిక సాయం చేయాలని జల్లి గ్రామం నుంచి జక్కా అశోక్ ( మాజి ఎం పి పి )యాట సుధాకర్, వంగ పండ్ల పెద్దరాజు, ఎండి ఖాదర్, ఎట్ట బోయిన కుమార్, అంబాల ప్రవీణ్, పోలిశెట్టి చిరంజీవి, కోరుకుంటూ, తుమ్మేటీ సుధాకర్, సంగెం రమేష్, బాధిత కుటుంబాన్ని త్వరగా ఆదుకోవాలని కోరుకోవడం జరుగుతుంది

# యదార్ధ సంఘటనకు చలించి తయారుచేసిన ప్రాజెక్టుకు

**-రాష్ట్రస్థాయిప్రదర్శనకు అవకాశం**



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 14 వుదయం ప్రతినిధి : ఇద్దరి ప్రాణాలను బలిగొన్న కల్వర్టు దృష్టిలో పెట్టుకొని, రాజపేట మండలంలో జరిగిన యదార్థ సంఘటన పునరావృతం కాకుండా తయారుచేసి ప్రదర్శించిన ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో బహుమతి పొందడమే కాకుండా రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక అయింది. యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో రెండు రోజులపాటు జరిగిన సైన్స్ ఫెయిర్ లో రాజపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థి బోళ్ల సంజయ్ రెడ్డి ప్రదర్శించిన ప్రాజెక్టుకు అందరి ప్రశంసలతో పాటు జిల్లాస్థాయి బహుమతి దక్కించుకుంది. సైన్స్ టీచర్ ఇప్ప సంజీవులు సహకారంతో తయారు చేసిన వ్యక్తి ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయి ప్రజలకు ప్రదర్శనకు కూడా ఎంపిక అయింది. ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత వివరాలు తెలుపుతూ ఉపాధ్యాయులు ఇప్ప సంజీవులు విద్యార్థి బోళ్ల సంజీవరెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. ఇది రైన్ డ్రాప్ తో పనిచేస్తుందని కల్వర్టుపై నీటి ప్రవాహం ఎక్కువైనపుడు ప్రమాదకర సూచికంగా ఎర్ర బల్బు వెలుగుతోందని ఉపాధ్యాయులు ఇప్ప సంజీవులు చెప్పారు. అప్పుడు ప్రవాహం దాటవద్దని చెప్పారు. ఇలాంటి పరికరం ఏర్పాటుతో కల్వర్టులు దాటేటప్పుడు ప్రమాదాలు జరగవని ఆయన వివరించారు.

# పౌష్టిక ఆహార మెనూ ను ప్రారంభించిన డి ఎం హెచ్ ఓ సాంబశివరావు



వరంగల్, డిసెంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ మరియు తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వసతి గృహాల విద్యార్థినీ విద్యార్థుల కొరకు నూతనంగా ప్రవేశపెట్టిన పౌష్టిక ఆహార మెనూ ను జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలనుసార ప్రకారము ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు నేడు బీసీ వెల్ఫేర్ బాలికల వసతిగృహము న్యూ శాయంపేట నందు ప్రారంభించినారు. ఈ సమావేశంలో డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పౌష్టిక ఆహార డైట్ ను 40 శాతం అదనంగా ,పిల్లల కాస్మోటిక్ అవసరాలను 200 శాతం పెంచడము జరిగినదని తెలిపినారు. ఈ నూతనంగా సవరించిన డైట్ ను పిల్లలకు అందించి వారి శారీరక ,మానసిక అభివృద్ధికి దోహదపడేటట్లు వసతి గృహ నిర్వాహకులు నిర్వహించాలని కోరినారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన నీటిని ,కలుషితం గాని ఆహారమును తీసుకోవాలని కోరినారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ పర్సనాలిటీ డెవలప్మెంట్, మానసిక ఒత్తిడి, విద్యకు సంబంధించిన మెలుకువలపైన వివరించడం జరిగినది. పేరెంట్స్ కమిటీ నుండి వచ్చిన శ్రీమతి సరోజ మాట్లాడుతూ పిల్లలు సమయమును సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన స్థితికి చేరాలని కోరినారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి కృష్ణవేణి వసతి గృహ వంటశాలను ,స్టోర్ రూములను , భోజనశాలను చూపించడం జరిగినది. పిల్లలకు అందిస్తున్న సేవల గురించి వివరించడం జరిగినది. అనంతరం విద్యార్థులతో మాట్లాడిస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది. విద్యార్థులతో కలిసి ఆహ్వానిత అధికారులు భోజనాలు చేసినారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ సాంబశివరావు డిఎంహెచ్వో వరంగల్, డాక్టర్ మోహన్ సింగ్ డిప్యూటీ డిఎంహెచ్వో వర్ధన్నపేట, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి, విద్యార్థినిల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# డిటి డిఓ మడావి

**-గంగాదర్ ని. సస్పెన్ ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలి**



చెన్నూరు డిసెంబర్ 14వుదయం : మంచిర్యాల జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధిరి కరిని డీటీ డి ఓ టెన్ వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.. హైకోర్టు ఉత్తర్వుల ను గౌరవించి ప్రభుత్వం వెంటనే మంచిర్యాల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డిటి డిఓ మడావి గంగాదర్ ని. సస్పెన్ ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. అని గిరిజన సంఘాలు డిమాండ్ చేశారు. కోటపల్లి మండలంలోని కావిరి కొత్తపల్లి గ్రామం లో ఆదివాసిలు నిర్వహించే పొడు వ్యవసాయం చేసు కుంటన్న వారికి అట్టి భూములను ప్రభుత్వం సింగరిణి సంస్థకు అప్పగించే ప్రయత్నం, కుట్ర జరుగుతుందిఅని. కావున అలాంటిప్రయత్నంప్రభుత్వంమానుకోవాలిఅని. కాసిపేట మండలంలోని తిరుమల పూర్ గ్రామంలొ 8 మండలల లో ఆదివాసిలు సాగు చేసుకుంటున్న భూములలో మినరల్ డెవలప్మెంలో %-% కార్పొరేషన్ వారు వారి ఫ్లెక్సిలు, బోర్డు పెట్టి అట్టి భూములను స్వాధీనం చేసుకోవడం. హేయనీయమైన చర్య, కాబట్టి ఈ సంస్థ వారు ఇట్టి పనులు ప్రతిధి ఆపాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపాడుతామని. రాష్ట్రంలొ ఆదివాసీల ఉన్నత వర్గాలు చేసేభౌతిక దాడులు అరికట్టాలి అని. తక్షణమే వారిపైఎస్సి ఎస్టీ , అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి అని అట్రాసిటీ బాధితులకు పరిహారం తక్షణమే చెల్లించేలా ప్రభుత్వం బాధ్యతలు తీసుకోవాలని ఈ విషయం పై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి అనికోరారు. జిల్లా కేంద్రంలో ఆదివాసి భవనం కు భూమి కేటాయించి నిర్మాణం చేపట్టాలని కోరారు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రధాన కూడా మీ వద్ద కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆదివాసీల మనుగడను కాపాడాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మంచిరాల జిల్లా నాయకులు జెక శేఖర్ జిల్లా అధ్యక్షులు బండి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దల వెంకటేష్ జిల్లా కోశాధికారి చేడంక మాంతయ్య జిల్లా సీనియర్ నాయకులు దుగ్నే జియులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టలను సందర్శించిన తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ



డిసెంబర్:1/12/2024, వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఐలాపురం గిరిజన గురుకులం, ఎల్సిరెడ్డిపల్లి ఏజిహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాల, ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో కొత్త డైట్ మెనూ ను పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ ప్రారంభించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్, స్టూడెంట్స్ తో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఐదవ తరగతి నుంచి పీజీ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ లో డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు గతంలో ఉన్నదానికంటే ప్రస్తుత ప్రభుత్వం 40% పెంచిందని ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో సంక్షేమ స్కూల్స్, హాస్టల్స్ మరింత బలోపేతం అవుతాయన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని వెల్లడించారు. అన్ని పాఠశాలలో,కళాశాలలో విద్యాపరంగా పిల్లల అభివృద్ధికి టీచర్లు, లెక్చరర్లు పాటుపడాలని, ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ పాఠశాల, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినిలు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే



డిసెంబర్:14/12/2024, వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ముసలమడుగు గ్రామంలో 10 లక్షల ఖర్చుతో ఐటిసి వారి సిఎస్ఆర్ నిధులతో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులుపాయం. ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు,ఐటిసి అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# అనాధ పిల్లలకు అండగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.



యాదాద్రి భువనగిరి/ రాజపేట డిసెంబర్ 14 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం రేణికుంట గ్రామంలో 13 రోజుల క్రితం మరణించిన పేద కుటుంబానికి చెందిన బర్ల బాల నర్సయ్య కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో బాల నరసయ్య గాయపడి మృతి చెందగా,15 నెలల క్రితం బాల నరసయ్య భార్య రేణుక మృతి చెందింది. బాల నర్సయ్య మృతితో పిల్లలు అనాధలుగా మారారు. బాలనర్సయ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూతురు నికిషా కొడుకు సాత్విక్ లు తల్లిదండ్రులను కోల్పోయారు. అనాధలుగా మిగిలారు. తల్లి తండ్రి ఇద్దరు లేరు వారి నానమ్మ గురువమ్మ ఉన్నప్పటికీ ఆమె వయోభారంతో ఇబ్బందిపడుతుంది. ఆమెకు 78 సంవత్సరాలు ఇప్పుడు ఆ ఇద్దరి పిల్లల్ని చూసుకునే పరిస్థితిలో లేదు ఆ ఇద్దరు పిల్లలు ఆమెను చూసుకునే దుస్థితి ఆ పిల్లలది వారిని చూసి చలించిన తీన్మార్ మల్లన్న గారు తక్షణసాయంగా 10000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆ పిల్లలను హాస్టల్స్ లో చదివించడానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్, సేవాదళ్ యాదాద్రి బ్లాక్ అధ్యక్షులు రంగా ఆంజనేయులు గౌడ్, మండల నాయకులు సదానందం, రావుల హరిబాబు, బొద్దుల స్వామి, పోసుగొండ మధు, రంగ రాములు, పోసుగొండ ఉపేందర్, దయ్యాల వెంకటేశం, బండి శ్రీశైలం, రంగళ్ళ మాతయ్య, సంఘీ యాదగిరి, కొంగరి శ్రీహరి, ఇతర గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

## కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా



కాగజ్ నగర్,డిసెంబర్14,(వుదయం ప్రతినిధి ):ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఏకలవ్య టి. జి. ఈ. ఎం. ఆర్. ఎస్. పాఠశాలలో డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరై పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, నిద్రించే గదులను పరిశీలించి మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు 8 సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన మెనూ ప్రకటించిందని, ప్రతిరోజు వివిధ రకాలైన మెనూను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కామన్ డైట్ చార్జీలు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు 950 రూపాయల నుండి 1 వేయి 330 రూపాయల వరకు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు 1 వేయి 110 రూపాయల నుండి 1 వేయి 740 రూపాయల వరకు, ఇంటర్ విద్యార్థులకు 1 వేయి 500 రూపాయల నుండి 2 వేల 100 రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం భారీగా పెంచడంతో పాటు విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఇంటి వద్దకు "ఆదర్శ" ఉపాధ్యాయులు:



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి):విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులతో విద్యార్థుల ప్రగతి గురించి చర్చించడం వల్ల ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య స్నేహభావం ఏర్పడుతుందని ఉపాధ్యాయుడు చిత్తలూరి సత్యనారాయణ అన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలం వల్లాల ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు శనివారం రోజు పాఠశాలకు సెలవు అయినప్పటికీ వల్లాల
,అడ్లూరు గ్రామాలకు చెందిన పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వాళ్ళ ఇండ్లకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి, పిల్లల విద్య పట్ల అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఇంగ్లీష్ , తెలుగు ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ, కుక్కడపు శ్రీనివాస్ లను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసించారు.

# పదవీ విరమణ బకాయిల చెల్లింపుకు హైకోర్టు ఆదేశాలు...



కోరుట్ల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) పదవీ విరమణ బకాయిలను 24 శాతం వడ్డీతో చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుల హరి ఆశోక్ కుమార్ తెలిపారు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి కార్యాలయంలో సీనియర్ సూపరింటెండెంట్ గా అన్నపూర్ణ పదవీ విరమణ పొందగా 10 నెలలుగా ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వక పోవడంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు దీనిపై విచారణ జరిపిన జస్టిస్ పుల్లా కార్తీక్ ధర్మాసనం పదవీ విరమణ బకాయిలను 24 శాతం వార్షిక వడ్డేతి కలిపి ఆరు వారాల్లో చెల్లించాలని ట్రెజరీ కార్యాలయంను ఆదేశించారని పెన్షనర్ల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు

# పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే మార్గం - ఎమ్మెల్యే.



కాగజ్ నగర్,డిసెంబర్14,(వుదయం ప్రతినిధి): కాగజ్ నగర్ మండలం లోని గన్నారంలో గల ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల ఎం జె పి బాలికల గురుకుల పాఠశాలలో శనివారం రోజున సహపంక్తి భోజనాల కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం పెంచడం అభినందనీయమని, విద్యార్థులు మంచి ఆహారం తీసుకుని చదువులపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే శరణ్యమని అన్నారు.గురుకుల పాఠశాల అభివృద్ధి మరియు అసంపూర్తి భవనాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందంతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వేణు గోపాల్, ప్రిన్సిపల్స్ రమ్య, వేణి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్, మాజీ జడ్పీటిసి పంద్రం పుష్పలత, మాజీ సర్పంచ్ ధోతుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మంగిలాల్, సామల తిరుపతి, శేఖర్, బాబురావు, దిలీప్, భుజంగ్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఆలయానికి సీసీ కెమెరాలు

## -ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కు గ్రామస్థుల కృతజ్ఞతలు



రాయపర్తి డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): మండలంలోని వెంకటేశ్వరపల్లి లోని వెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యనున్నారు. ఈ క్రమంలో శనివారం ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల కిందట ఆలయానికి అరకిలోమీటర్ దూరంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయానే అనుమానాలు నెలకొన్నాయి. దీనికి తోడు ఆలయానికి రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో గ్రామస్తులు అడిగిన వెంటనే ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి ఏర్పాటుకు సహకరించారన్నారు. రెండు రోజుల్లో కెమెరాలు ఏర్పాటు చెయ్యనున్నట్లు తెలిపారు. ఆలయానికి ప్రభుత్వం రక్షణ కల్పించడంలో విఫలం అయిందన్నారు. ప్రభుత్వం చెయ్యాల్సిన పనిని సైతం తన స్వంత ఖర్చులతో చేసేందుకు ముందుకు రావడం సంతోషాకరమని గ్రామస్తులు కొన్నియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఎండీ యూసఫ్, గజవెల్లి ప్రసాద్, రవి, గ్రామస్తులు కుందూరు భీష్మారెడ్డి, గూబ యకమ్మ, పున్నం కుమారస్వామి, కరుణాకర్, పున్నం సతీష్, గూబ సమ్మయ్య, సారయ్య, ఇంతల కుమార్, అంజయ్య, మంద శ్రీనివాస్ రెడ్డి, పలువురు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల హాస్టల్ల ను సందర్శించిన ఎంపీడీవో





చిట్యాల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): యూనిఫామ్ డైట్ ప్రోగ్రాం లో భాగంగా చిట్యాల మండలం లోని ఉరుమడ్ల, పెద్ద కాపర్తిలోని హాస్టళ్లను ఎంపీడీవో ఎస్వీ జయలక్ష్మి, ఎంఈఓ సైదా నాయక్, డిటి విజయ, ఆర్ ఐ జానీ షరీఫ్ లు సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థులు ఎంపీడీవోకు తెలుపగా పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రతిభ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సత్యనారాయణ,అడిషనల్ ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి,హాస్టల్ వార్డెన్ రాజు,ఉరుమడ్ల పంచాయతీ సెక్రెటరీ ప్రసన్న పాల్గొన్నారు.

# రెండవ విడుతలో 96 మంది ఐ పేషెంట్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి కి తరలింపు





చెన్నూరు డిసెంబర్ 14వుదయం : డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి, కరీంనగర్ సౌజన్యంతో వైస్ చైర్మన్ లయన్ చిదురా సురేష్ సహకారంతో చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తేది. 10.12.202 మంగళవారం నాడు ఉచిత నేత్ర వైద్య చికిత్స శిభిరం సాయిరాం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విషయం తెలిసిందే.మొదటి విడుతలో 37 మంది రేకుర్తిలో కంటి ఆపరేషన్ విజయవంతంగా ముగించుకొని చెన్నూరుకు తిరిగి వచ్చిన విషయం తెలిసిందే.
శనివారం రెండవ విడుతలో 96 మందిని మూడు బస్సుల ద్వారా రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపినట్లు చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి తెలిపారు.రేకుర్తి ఆసుపత్రి లో ఆదివారం నాడు కంటి ఆపరేషన్ లు అనంతరం సోమవారం నాడు చెన్నూరు కి తిరిగి వస్తారు.ఈ మెగా సేవా కార్యక్రమంలో సహకరించిన రేకుర్తి ఆసుపత్రి యాజమాన్యమునకు, డాక్టర్లకు, సిబ్బందికి, మా లయన్ సభ్యులకు, వాలంటీర్లకు,
ప్రతీ ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో లయన్ మొదటి ఉపాధ్యక్షులు లయన్ రత్న భాస్కర్ రెడ్డి,కార్యదర్శి లయన్ గర్రెపల్లి వెంకట నర్సయ్య, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ ఫర్ ఐ క్యాంప్స్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, సభ్యులు లయన్ రాపర్తి శ్యామ్ సుందర్,లయన్ సిరంగి సంపత్ కుమార్, లయన్ సోడం శ్రీనివాస్,లయన్ సల్లూరి శంకర్, లయన్ నూక వరప్రసాద్, లయన్ సద్దనపు గోవర్ధన్,లయన్ గుండ విష్ణు వర్ధన్, లయన్ పడమటింటి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక.




కాగజ్ నగర్,డిసెంబర్ 13,(వుదయం ప్రతినిధి): తెల ంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ అద్వర్యంలో శనివారం రోజున ఆసిఫాబాద్ జిల్లా మీసేవ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోడం జరిగిందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా గడ్డల సురేష్, ఉపాధ్యక్షులుగా ఎ లక్ష్మీనారాయణ, టి కిరణ్, కార్యదర్శి గా పి నరేష్, కోశాధికారి గా యాంసాని సంతోష్ సంయుక్త కోశాధికారిగా మతీన్, కార్యనిర్వాహక సభ్యునిగా బి రాకేష్, హన్మంతు, మొయినుద్దీన్, తధితరులను ఎన్నుకున్నట్లు తేలిపారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

బాన్సువాడ, డిసెంబర్ 14(ఎ.ఎం.ఎస్): కామారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని శనివారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా జనరల్ బడి సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందుఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నెరవేర్చకుండా విజయోత్సవాలు జరపడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.

# గొంతు కోసుకొని వ్యక్తి మృతి



చిట్యాల డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి) చిట్యాల పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డు వెళ్లే దారిలో రామగిరి శ్రీనివాస వరప్రసాద్ (60) కత్తి తో గొంతును కోసుకొని గాయంతో మరణించాడు. సంఘటన స్థలానికి డిఎస్పి శివరాం రెడ్డి,సిఐ నాగరాజు విచ్చేసి మృతుడి మృతదేహాన్ని పరిశీలించి సంఘటన వివరాలు తెలుసుకోవడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారము మృతుడు కేతపల్లి వాసి శ్రీనివాస్ జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ జగిత్యాల లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా 15 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నాడు మృతుడు తన కుటుంబ సభ్యుల పెళ్లిలకు వారి పిల్లల చదువులకు బాగా డబ్బు ఖర్చు పెట్టగా అదే క్రమంలో ఆర్థిక ఇబ్బందులు అవి చాలా అప్పులు చేయగా వాటి వలన మానసికంగా కృంగిపోయి శుక్రవారం నాడు ఇంటి నుండి తన సొంత గ్రామమైన కేతపల్లి లో తన పొలానికి సంబంధించిన కౌలు డబ్బులు తీసుకువస్తానని చెప్పి వెళ్ళాడు. కానీ శనివారం నాడు ఫిర్యాదుదారుడు కుమారుడు విస్రుత్ కు మృతుడు శ్రీనివాస్ మరణించాడని సమాచారం అందించగా అక్కడికి మృతుడి ఎడమవైపున సోలిడార్ 3జి ఫెస్టిసైడ్ ఉన్నవి అతను గొంతు కోసి కొని గాయంతో చనిపోయినాడు మృతుడికి ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. ఫిర్యాదు దారురాలు రామగిరి రుక్మిణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ధర్మ తెలిపారు.

# విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలతో పాటు, కాస్మోటిక్ చార్జీలను పెంపు

## నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం





నల్లగొండ డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలతో పాటు, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన 40 శాతం డైట్ చార్జీలు, కామన్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా శనివారం అయన నకిరేకల్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో పెంచిన డైట్ చార్జీలు, కామన్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత 7, 8 సంవత్సరాలుగా నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల డైట్ చార్జీలను పెంచలేదని, దీనివల్ల విద్యార్థులు పౌష్టికాహారం కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సంవత్సరం 40% డైట్ చార్జీలను పెంచడమే కాకుండా, కాస్మెటిక్ చార్జీలను సైతం పెంచడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించేందుకు పెంచిన డైట్ చార్జీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియా, సెల్ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. బాగా చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానానికి రావాలని ఆయన ఆకాంక్షించారు.
విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు దృష్టి కేంద్రీకరించాలని ఆయన అన్నారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, గుణాత్మక విద్యను, నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిందిగా పాఠశాలల యజమాన్యాలకు ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత,వైస్ చైర్మన్ ఉషారాణి, స్పెషల్ ఆఫీసర్ జి సుధీర్, పాఠశాల ప్రిన్సిపల్ జె.శోభారాణి, ఎంఈఓ నాగయ్య తదితరులు హాజరయ్యారు